వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 155 సోమవారం | 18 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



## ప్రజా వినతులకు పరిష్కారం చూపండి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

8లో..



# ఎంపీ సీటుకు.. 'అరూరి' గురి

కలిసి రానున్న రిజర్వేషన్

రాజకీయ గురువుతో కలిసి మంతనాలు

దయాకర్‌కు ఈ సారి టికెట్ కష్టమే..

వివరాలు 2లో..

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పక్కా ప్రణాళిక రూపొందిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుని పక్కా ప్లాన్‌తో ముందుకు సాగాలని భావిస్తోంది. మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సిట్టింగులపై ఉన్న ప్రజా వ్యతిరేకతతోనే అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైనట్లు గుర్తించి ఆ పార్టీ పెద్దలు పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి తప్పిదాలు జరుగకుండా జాగ్రత్త పడుతున్నారు. కొత్త వారికి అవకాశం కల్పించడం ద్వారా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నుంచి ఇటీవల బీఆర్ ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలైన అరూరి రమేశ్ వరంగల్ ఎంపీ సీటుకు గురిపెట్టినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీలో పలుకుబడి కలిగిన లీడర్ గా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. దీంతో ఈ సారి ఎంపీ టికెట్ అరూరికే అంటూ వైరల్ అవుతోంది. అయితే ఇప్పటికే రెండు సార్లు విజయం సాధించిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ హ్యాట్రిక్ సాధించాలన్న పట్టుదలతో తనవంతు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు



2లో..

## ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ములుగులో విద్యాభివృద్ధికి వారు ఎనలేని కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క



8లో..

## జాతరకు సహకరించండి

మంత్రి సురేఖను కోరిన రాందేవ్

# ఎంపీ సీటుకు.. 'అరూరి' గురి



**కలిసి రానున్న రిజర్వేషన్**

**రాజకీయ గురువుతో కలిసి మంతనాలు**

**దయాకర్ కు ఈ సారి టికెట్ కష్టమే..**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఫిబ్రవరి నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగవచ్చున్న ఊహాగానాలతో అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెల రోజులుకూడా కాకముందే ఇప్పుడు లోక్ సభ ఎన్నికలకు రెడీ కావాల్సిన సమయం ఆసన్నమైంది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్ష పార్టీకి పరిమితమైన బీఆర్ ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి పరువు నిలుపుకోవాలని ఆశిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించి కార్యకర్తలు, నేతలకు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ఒక అడుగు ముందే వేసినట్లు చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగా లోక్ సభ స్థానాలకు ఇంచార్జులను కూడా ప్రకటించింది. చేవెళ్ల, మహబూబ్ నగర్ నియోజక వర్గాల బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డికి అప్పగించారు. అదేవిధంగా అదిలాబాద్ బాధ్యతలను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కరీంనగర్ పొన్నం ప్రభాకర్ లను నియమించింది.

## వరంగల్‌పై ఆరూరి ఆసక్తి..

రెండు సార్లు వరంగల్ ఎంపీగా నెగ్గిన పసునూరి దయాకర్ ను కాదని, ఈసారి బీఆర్ఎస్ అధిష్టానం కొత్తవాళ్లకు చాన్స్ ఇస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రమేశ్ లోక్‌సభ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని చూస్తున్నారు. రిజర్వుడు సీటు కావడం ఆయనకు కలిసొచ్చే అంశంగా మారింది. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రాజకీయ గురువు కడియం శ్రీహరితోపాటు మిగిలిన పార్టీ నేతలతో అరూరికి మంచి సంబంధాలున్నాయి. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఎంపీ ఎన్నికలకు అరూరి రెడీగా ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ పెద్దలతో పలు మార్లు సమావేశం కావడంతోపాటు టికెట్ తనకు ఇవ్వడం ద్వారా కలుగు ప్రయోజనాలను వివరిస్తున్నారు. పసునూరి దయాకర్ రెండు సార్లు ఎంపీగా విజయం సాధించినా ఆయన తన నియోజవకర్గంలో చేసిందేమీ లేదనే చెప్పవచ్చు. కనీసం ప్రజలతో కూడా ఆయనకు మంచి సంబందాలు లేవు. ఏనాడు ఆయన ప్రజా క్షేత్రంలో లేడనే అపవాదు మూటగట్టుకున్నారు. పదవులను తన సొంతానికి వినియోగించుకున్నారు తప్ప కార్యకర్తలకు, ప్రజలకు ఆయన చేసిన మేలంటూ ఏమీ లేదన్న ప్రచారం సాగుతోంది. మరోసారి ఆయనకు టికెట్ కేటాయిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే వ్యతిరేక ఫలితాలు వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అయితే సిట్టింగ్ ఎంపీగా దయాకర్ మూడోసారి అవకాశం కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. పసునూరి మీద వ్యతిరేకత కూడా అరూరి రమేశ్ కు కలిసి వచ్చే అవకాశంగా మారుతోంది.

## కాంగ్రెస్ పార్టీలో పోటాపోటీ..

కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతోపాటు గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దొమ్మాటి సాంబయ్య పేర్లు ఇప్పటివరకు ముందు వరుసలో ఉన్నాయి. అయితే పోలీస్ జాబ్‌ను వదులుకుని రాజకీయాల్లోకి వచ్చిన దొమ్మాటి సాంబయ్య కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పనిచేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఆయనే పోటీ చేశారు. మరోసారి అవకాశం ఇవ్వాలని గాడ్‌ఫాదర్లతో గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. మాస్ లీడర్‌గా సిరిసిల్ల రాజయ్యకు పార్టీ గుర్తింపు ఇచ్చినా.. అప్పట్లో వారి ఇంట్లో జరిగిన కోడలు, మనుమడు, మనుమరాలి ఆత్మహత్య ఇష్యూతో దూరం పెట్టింది. ప్రస్తుతం ఆయన పార్టీలో యాక్టివ్ అయ్యారు. దీంతో ఎస్సీ నియోజకవర్గం వర్ధన్నపేట ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించగా, కేఆర్.నాగరాజుకు ఇవ్వడంతో తప్పుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాత మిత్రులతో కలిసి ఎంపీ టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరికితోడు నమిండ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల రామకృష్ణ, మహిళా కోటాలో భారతి, ఇతర జిల్లాల నేతలు టికెట్ దక్కించుకోవాలని చూస్తున్నారు.

# ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ములుగులో విద్యాభివృద్ధికి వారు ఎనలేని కృషి**

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క**



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో విజ్ఞాన వెలుగులను విరజిమ్ముటకు, 48 పాఠశాలలో రూ.35 లక్షల విలువ జేసే గణితం, సైన్స్ ప్రయోగశాల కిట్స్ ను అందజేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జెన్య ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ–శిసు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణంలో జన్య ఫౌండేషన్ సౌజన్యం, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో నిర్వహించిన జన్య గణిత సైన్స్ ప్రయోగశాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల్లో గణిత, విజ్ఞాన శాస్త్ర నైపుణ్యాలను అభివృద్ధి చెందించుటకు ఈ ప్రయోగశాల కృత్యాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జన్య ఫౌండేషన్ వారు ములుగు జిల్లాలో సేవలందించేందుకు ప్రోత్సహించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కందాల రామయ్, గణిత ఫోరం ప్రతినిధులు ఏల్ల మధుసూదన్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి కృషిని కొనియాడారు. జిల్లాలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఎంతోమంది ఉన్నారన్నారు. వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల, ఉపాధ్యాయ విద్యా కళాశాల, పాలిటెక్నిక్ కాలేజ్ వంటి ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పి భవిష్యత్తులో ములుగు జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతానన్నారు. అంతే కాకుండా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల కోసం ములుగు జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే విద్యా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్ మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సహకారంతో జిల్లాలో నాణ్యమైన విద్యను అందిస్తూ, క్షేత్రస్థాయిలో విద్యార్థులకు విద్యా ఫలాలు అందేలా శక్తి వంచన లేకుండా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కృషి చేస్తామని పాణిని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ ప్రతినిధులు సురేంద్ర కుమార్, మిలన్ నెహ్లోని, రామకృష్ణ, తాన్య, కార్యాలయ కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, దివాకర్, సాంబయ్య, సురేందర్, డీఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాపరెడ్డి, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, గణిత, సైన్స్ ఉపాధ్యాయులు విద్యాభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కాలనీ సందర్శన..

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం పాలంపేట గ్రామంలో గృహాలు నిర్మించుకుని దీక్ష చేస్తున్న జర్నలిస్టుల కాలనీ వద్దకు చేరుకుని జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సీతక్క కు పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో సీతక్క మాట్లాడుతూ.. వెంకటాపూర్ జర్నలిస్టులతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు బాదం ప్రవీణ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, చెన్నోజు సూర్యనారాయణ, బండి శ్రీను, జర్నలిస్టులు బేతి సతీష్, ఒద్దుల మురళి, అలుగొండ రమేష్, మునిగల రాజు, కేతిరి భిక్షపతి, రాంగిశెట్టి రాజేందర్, పిల్లల మర్రి శివ, పిల్లలమర్రి రామ్, తీగల యుగేందర్, దేశిని వినీల్, విక్రమ్, సారంగం, అశోక్, రఫీ, రవిరాజా, ప్రశాంత్, ఇంద్రాదేవి, చంద్రమౌళి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సమస్యలపై దృష్టి సారించాలి

**సీపీని కలిసిన సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు**

**వరంగల్ వాయిస్, క్రైం :** హనుమకొండ సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల సమస్యలు, పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటుపై ఫోరం సభ్యులు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అనసూరి చంద్రమౌళి, ఇతర సభ్యులు వేల్పుల దేవచారి, రావుల కొలను రామమూర్తి, పగడాల సరళ, కంది వీర భద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

## సీపీని కలిసిన అదనపు కలెక్టర్..

భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన ఉమా శంకర్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.





## నేత్రదానంతో అంధులకు చూపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని దుర్గేశ్వర ఆలయం వీధి ఎస్ఎస్ నివాసి గంప మోహన్ 80 సంవత్సరాలు సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. దీంతో కుమారుడు పవన్ కుమార్ కుటుంబ సభ్యులు భార్య కస్తూరి, కూతుళ్లు శ్రీలత, సునీత మనవమలు మృనాల్, శశాంక్ సహకారంతో సమాజ హితం కోరి నేత్రదానం చేశారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరి నిపుణులు ఏ లక్ష్మణ్ నేత్రాలను సేకరించారు. నేత్రదానంతో ఇద్దరు అంధుల్లో జీవితాలకు వెలుగు చూపించిన వారవుతారని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నేత్ర దానం చేసిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ మరణానంతరం ఎనిమిది గంటల లోపు నేత్రదానం చేస్తే ఇద్దరు అంధలకు జీవితాన్ని అందించిన వారవుతారని చెప్పారు. సలహాదారుడు డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మరణానంతరం నేత్ర దానం చేసి జీవితాన్ని సార్థకత చేసుకొని సామాజిక బాధ్యత నెరవేర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, పెద్దలు లక్ష్మీనారాయణ, భిక్షపతి, వాసవి క్లబ్ సెక్రటరీ, వీరన్న, భిక్షపతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నేత్ర, అవయవ, శరీర దాతలు అధ్యక్షుడు మల్లారెడ్డి, సలహాదారుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సెల్ నెంబర్లకకు 8790548706,9949892985 తెలియజేయాలని కోరారు.

## నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** చెన్నారావుపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాస్ ను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుండే కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, జోరు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## శిలాఫలకం మొదటి వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో స్వరాజ్య పాదయాత్ర శిలాఫలక మొదటి వార్షికోత్సవం సోమవారం మండల అధ్యక్షుడు కోడేపాక ప్రతాప్ మహారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రత్నాకర్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారధన్ మహారాజ్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ప్రజలు స్వరాజ్యాన్ని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని అణగారిన ప్రజలు పరిపాలించాలనే లక్ష్యంతో 2022 మార్చి 15న ప్రారంభమైంది. 10,000 కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర 33జిల్లాలు 300మండలాలు 3000గ్రామాల గుండా సాగిన మహోన్నతమైన పాదయాత్ర 2022 డిసెంబర్ 17న నడి కూడ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్వరాజ్య పాదయాత్రకు చిహ్నంగా ఏర్పాటు చేసిన శిలాఫలకానికి నేటికీ సంవత్సరం పూర్తైంది. ఈ సందర్భంగా పాదయాత్రను గుర్తు చేస్తూ నేడు మండల కేంద్రంలో శిలాఫలకం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మడికొండ ఐటీ పార్క్ మెగా జాబ్ మేళా

### ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని మడికొండ ఐటీ పార్క్ లో క్వాడ్రంట్ టెక్నాలజీ సొల్యూషన్ ఐటీ కంపెనీలో తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సుమారు 36కంపెనీస్ నిర్వహించిన మెగా జాబ్ మేళాను వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యుడు కే ఆర్ నాగరాజు సోమవారం ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 15000 వేల మంది నిరుద్యోగ విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ 36కంపెనీల





నుంచి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు వచ్చినా కంపెనీలో ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు ఇది ఒక గొప్ప అవకాశమని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఈ జాబ్ మేళాలలో అవకాశం దొరకని వారు నిరుత్సాహపడకూడదని, ప్రతి ఒక్కరికి జాబ్ కల్పించే బాధ్యత మేము తీసుకుంటానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్వాడ్రంట్ టెక్నాలజీ సొల్యూషన్ సీఈఓ వంశీ రెడ్డి, 36కంపెనీల ప్రతినిధులు, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సభ్యులతో పాటు నిరుద్యోగ విద్యార్థి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో బేస్బాల్ క్రీడలను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, అందుకు



తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహ ణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరఫున కూడా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. తాను కూడా స్కూల్లో ఉన్నప్పుడు రన్నింగ్ లో ఫస్ట్ ఉండే దానినన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ చదువులో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ జ్యోతి, రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, పీఏసీఎస్ చైర్మన్, కాకిరాల హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు నర్కుటి గజానంద్, భూసాని రాము, నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, పెద్దగాని సోమయ్య, ధరావత్ సోమన్న, మోహన్, కిషన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** కాజీపేట మండలం మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర దేవస్థానంలో 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల నాగమణి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినందున వర్ధన్నపేట ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజు గెలిచినందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు తోట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా దేవుడి దయతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పరిపాలన అందించాలని మెట్టు రామలింగేశ్వరుడిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బిల్లా రవి, జ్యోతి అమర్నాథ్, నవీన్ యాదవ్, రజిని వేణు యాదవ్, భాష, నాగరాజు, శివ బాబు, కృష్ణ, యాదవ రెడ్డి, బషీర్, సంతోష్, గడుసు రాజు, చంద్రమౌళి, రాజేందర్, కుమార్, స్వామి, గోపి, కుమారు, సాయిలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి

### కేసీఆర్ అనాలోచిత నిర్ణయంతో రైతుల ఇక్కట్లు
### సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలి
### న్యాయవాది కలకోటి మహేందర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ధరణి పోర్టల్ ద్వారా గత మూడు సంవత్సరాల కిందట సాదాబైనామా ద్వారా తీసుకున్న 9.24 లక్షల అప్లికేషన్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఓఆర్ యాక్ట్ రద్దు కాకముందు 2, 29, 693 దరఖాస్తులు తీసుకున్నారు. రెవెన్యూ చట్టం రద్దై కొత్తది వచ్చాక 6,74,201 దరఖాస్తులను స్వీకరించటం వలన న్యాయపరమైన చిక్కులు వచ్చాయని, ఇదీ గత ప్రభుత్వ వైఫల్యమని కలకొటి మహేందర్ న్ పేర్కొన్నారు. ధరణి పోర్టల్లో అర్జీ పెట్టుకున్నా రైతులకు గత ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడం వలన హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉండడం వలన న్యాయం జరగలేకపోయిందన్నారు. దీనివల్ల చిన్న, సన్న కారు రైతులు పట్టా పాస్ బుక్కులు కాకపోవడం వలన వారికి రావాల్సిన రైతుబంధు, రైతు బీమా ఇతర సబ్సిడీలు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సదరు రైతులు ఆత్మనూన్యత భావంలో మగ్గిపోతున్నారని, మరణించిన రైతులకు రైతు బీమా వర్తించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించుటకు , భూములను క్రమబద్దీకరణ చేసి తెలంగాణ పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుటకు సదరు జిల్లా కలెక్టర్లకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. అలాగే హైకోర్టులో నడుస్తున్న కేసు విషయంలో న్యాయనిపుణులతో చర్చించి సత్వర పరిష్కారం చేయాలని న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయం ద్వారానే ఈ తప్పిదం జరిగిందని, చట్టాన్ని రద్దు చేసి దరఖాస్తులను తీసుకున్నారని కలకొటి మహేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాదాబైనామా 9.24 లక్షల దరఖాస్తులను ఈ కొత్త ప్రభుత్వమైన పరిష్కారం చేస్తుందని రాష్ట్రంలో ఉన్న రైతులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.



వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 18, డిసెంబర్ 2023
www.warangalvoice.net

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుడు మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు నేటి ప్రభుత్వం ప్రతి ఉద్యమకారుడికి 250గజాల ఇంటి స్థలం, ప్రతినెల రూ. 25000 పెన్షన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టినందున ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన ఉర్సు ఉద్యమకారుల సమావేశంలో కన్వీనర్ మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు చేసి జైలు జీవితం గడిపిన వారిని రిమాండ్, అరెస్టులు, బైండోవర్లు చేయడంతో వారి జీవన విధానం అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. పోలీస్ శాఖ ద్వారా ఉద్యమకారులను గుర్తించి ప్రశంసా పత్రాలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. నేటి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం కన్వీనర్ మరుపల్ల రవి, కోకన్వీనర్ యేలగం సత్యనారాయణ, సభ్యులు శంకేశి లింగమూర్తి, బత్తుల కుమార్, మెంతుల యాదగిరి, కోడూరు నరేష్, మోక్ష, అచ్చ వినోద్, సోమ మధుకర్, గొలనుకొండ ఉపేంద్ర, ముస్కే ప్రమీల దేవి, పప్పుల మంజుల, అవునూరి లక్ష్మి, కొడిపాక రమాదేవి, కన్నబోయిన రేణుక, పల్లకొండ యాకలక్ష్మి, బొమ్మగాని కుమార్ స్వామి, మాడిశెట్టి రాజ్ కుమార్, భూపెల్లి సురేందర్ లు పాల్గొన్నారు.

## కుష్టు బాధితులకు సెల్ఫ్ కేర్ కిట్టు పంపిణీ



**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి బాధితులకు స్వీయ సంరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ కేర్ కిట్టు 16మందికి అందజేశారు. ఇందులో కాటన్, అయోడిన్ హైడ్రోజన్ పోరా ఎక్సైడ్ మల్టీ విటమిన్ టాబ్లెట్స్, డెట్టాల్‌తో కూడిన కిట్ ఇవ్వటం జరిగింది. దీని ద్వారా వారికి అల్సర్ (పుండ్లు)నివారణ అరికట్టేందుకు అవకాశం ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూరు డాక్టర్ జ్వలిత తెలిపారు. ఇందులో డాక్టర్ మీరజ్ ప్రియాంక పాల్గొన్నారు. డీఎంహెచ్ఓ వనంకార్ రెడ్డి మాట్లాడుతూ ఆశలు ఇంటింటికీ తిరిగి సర్వే చేయటం, రోగుల గుర్తింపు సకాలంలో చేస్తే కుష్ఠు నివారణ సాధ్యమన్నారు. ఇందులో స్థానిక సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ జిల్లాలోని 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు-మల్లేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, రైతు రాజు, మహిళలు, యువకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలో పరకాల, పరకాల మున్సిపాలిటీ, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, జీడబ్ల్యూఎంసీ, సంగెం మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించిందన్నారు. పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని, రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దామని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూద్దామన్నారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పదవీలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖాలలో అండగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్‌కు ఒడిదొడుకులు కొత్తకాదని, రానున్న రోజుల్లో పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోదామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, పోరాటాలు కొత్త కాదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్‌లో మొక్కులు చెల్లింపు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపొందడంతో సోమవారం ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారం షరీఫ్ లో మొక్కిన మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుడి ప్రాంగణంలో ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని రైతులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కూడా సుఖ సంతోషాలతో నిండు నూరేళు జీవించాలని, అన్నారం షరీఫ్ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ పరకాల నియోజకవర్గం ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ప్రభాకర్



**వరంగల్ వాయిస్, పరకాల :** దేవాదాయశాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ మురళీధర్ రావును సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్ పటేల్ హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ఎంపీటీసీ గోపాల్ నాయక్ టెంపుల్ ప్రధాన అర్చకుడు కాండూరి రామాచార్యులతో కలిసి సాయిలి ప్రభాకర్ కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధిపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ టెంపుల్ అభివృద్ధిలో ఏఏ పనులు అవసరమో రాత పూర్వకంగా రాసి వారం రోజుల్లో తెలపండని, ఎస్టిమేట్ వేయించి నిధులు మంజూరు చేస్తానని చెప్పడంతో పాటు జాతర, టెంపుల్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శ్రీనివాస్, రాఘవేంద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను నర్సంపేట, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సచివాలయంలో కలిశారు. అభినందనలు తెలపడంతో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కమిటీ సభ్యుడు ఈవీ శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ నాయకుడు నాడెం శాంత కుమార్, పరకాల నియోజక వర్గ జిల్లా నాయకుడు బొల్లం శివ, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి కొండా సురేఖకు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్:** స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ ను సోమవారం సంబంధిత శాఖల అధికారులతో పాటు నేతలు, కార్యకర్తలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీలకు వినతి పత్రాలను అందించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి 95మంది ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కంచ రవీందర్-సరోజన దంపతుల కుమారుడు కంచ కృష్ణ పని నిమిత్తం ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో పరకాలకు తన సొంత వాహనం మీద పరకాలకు వచ్చి పోతుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించారు. మృతుడికి సుమారు 22 ఏళ్లు ఉంటుంది. యువకుడి మరణంతో నాగారం గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేసి పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కంచ రవీందర్ సరోజనకు ముగ్గురు సంతానం కాగా అందులో ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా చిన్న కుమారుడు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్నాడు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వరంగల్ వాయిస్, మరిపెడ :** తొర్రూరు డివిజన్ పరిధిలో 20 బుధవారం 3ఫేస్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మరిపెడ విద్యుత్ శాఖ ఏడీఈ లోక్ నాథ్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 220 కేవీ వడ్డేకొత్తపల్లి, 132 పెద్దనాగరం సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు కారణంగా డివిజన్ పరిధిలో తొర్రూరు,పెద్దవంగర, నర్సింహులపేట, దంతాలపల్లి, మరిపెడ సబ్ స్టేషన్ పరిధిలో 3ఫేస్ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని ఏడీఈ కోరారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసిన టీఎన్జీవోస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు వర్ధన్నపేట శాసనసభ్యుడిగా ఎన్నికైన శ్రీ నాగరాజుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పెద్ద ఎత్తున సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యుడు నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం అనునిత్యం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం,ప్రజల సంక్షేమానికి జిల్లా మంత్రులు, శాసన సభ్యులతో కలిసి పనిచేస్తామని, వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, భూక్యా రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజీవ్, గోపి కృష్ణ, ప్రణయ్, ఉదయ్ భాస్కర్, భగవాన్ రెడ్డి, అనుప్, పైడిరాజు, రమేష్, ప్రవీణ్, రాజేష్, ఎర్ర ప్రగడ, తదితరులతో పాటుగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కెనాల్‌పై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

### వెలికట్ట గ్రామస్తుల ఆధ్వర్యంలో ధర్నా



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డీబీఎం 59 కెనాల్ మీద అక్రమంగా నిర్మించిన పాఠశాల ప్రవేశ ద్వారం, కెనాల్ మీద కంచెలతో నిర్మాణం చేసిన ప్రహరీని తొలగించాలని గత నాలుగు ఐదు నెలల నుంచి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ఏఈఈ నుంచి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరికీ ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం రాలేదని సోమవారం రోజున తొర్రూరు విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ప్రదేశం దగ్గర ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు బంధు మహేందర్(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్యులు, మాలోతు సురేష్ బాబు(ఆప్ విద్యార్థి విభాగం), రాష్ట్ర అధ్యక్షుడు గంగాధరి సిద్ధూ(ఏబీవీపీ), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మధు(ఎన్ఎస్ యూఐ)లు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ సర్కార్ లో ఇస్టానుసారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను ఇబ్బందులు పెట్టిన సందర్భం చూశామన్నారు. నేడు ఆ కబ్జాల నుంచి ప్రభుత్వ భూములు విముక్తి కావాలలన్నారు. డీబీఎం 59 కెనాల్ కాలువ కుడివైపున 44ఫీట్లు ఉండాల్సిన భూమి 24 ఫీట్లకే పరిమితమైందని, మిగతా భూమి దాదాపు ఒక ఎకరం పాటు దారిని పోనుగోటి సోమేశ్వరరావు కబ్జా చేయడం జరిగిందని ఆరోపించారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు దారి కబ్జాకు గురి అయ్యిందని తెలిసినా కూడా చర్యలు తీసుకోవడంలో చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పోనుగోటి సోమేశ్వరరావు మీద క్రిమినల్ కేసులను నమోదు చేసి అటువైపుగా దారిని తీయాలని రైతులు వేడుకుంటున్నారన్నారు. కబ్జా చేసిన వ్యక్తి మీద చర్యలు తీసుకోకుండా ఆ విషయం తెలియజేసిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు కాలువలో పడకుండా పాఠశాల బౌండరీ లోనే కంచెను వేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు శుక్రవారంలోగా చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘ నాయకులే అక్రమంగా నిర్మించినటువంటి కంచెలను, పాఠశాల ప్రవేశద్వారాన్ని తొలగిస్తారని, అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోతే రైతులను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బంధు వెంకన్న, యాసారపు మల్లేష్, బంధు యాకయ్య, విద్యార్థి సంఘ నాయకులు సాయి కిరణ్, హరీష్, గణేష్, ప్రణయ్, అవినాష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడమే ధ్యేయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సర్వోదయ మిత్ర మండలి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మార్కజి, శాయంపేట్, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థులకు గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు, జనరల్ నాలెడ్జిలో 100 మార్కులకు గాను టాలెంట్ టెస్ట్ ను వదాన్య జన సొసైటీ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని సర్వోదయ ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన టెస్ట్ 12గంటలకు ముగియగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఈ విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడమే ఈ టెస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ వ్యవస్థాపకుడు, జీడబ్ల్యూఎంసీ 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో ఈ పరీక్ష ను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణకు సహకరించిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ వలంటీర్స్ మోడెం రాజేష్, పిన్నింటి విజయ్ కుమార్, మద్దెల కార్తిక్, శ్రీ సాయి, సాయి కుమార్, కార్తికేయ, అవినాష్, రియాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్స్ కోసం ఉద్యమిస్తాం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పాత పెన్షన్స్ విధానాన్ని కొనసాగించాలని, దీనిని తిరస్కరించాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని ఆల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సీతారాం అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెన్షనర్స్ పితామహుడు నకరా జయంతి సందర్భంగా ఘనంగా పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణ రాంబాబులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని గత 11సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని తిరస్కరించాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఏటీఓ నవీన్ కుమార్, ఎంపీడీవో కే ధన్ సింగ్, ఎంపీపీ అరుణ రాంబాబులు హాజరై సీనియర్ పెన్షనర్స్ లైన వై రామ్మూర్తి, జి వెంకట్ రెడ్డి, రాములమ్మ, వెంకటయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె వీరయ్య, మండల అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొడిశాల వీరయ్య, తొర్రూరు ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, కోశాధికారి కొమరయ్య, రాములు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మునీర్ ఎంపిక



**వరంగల్ వాయిస్, మరిపెడ:** తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మరిపెడ పెయింట్ అగస్టీన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్కే మునీర్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిస్టర్ దీన వ్యాయామ ఉపాధ్యాయుడు సుమన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఎస్కే మునీర్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో స్థానం దక్కించుకున్నట్లు వారు పేర్కొన్నారు. త్వరలో జనగామ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. చదువులతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందించదగిన విషయమని సిస్టర్ దీన అన్నారు. మునీర్ ను అభినందించిన వారిలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్రాన్సీ, సిస్టర్లు జోశ్విన్, ట్విన్సీ, జ్యోతిష్, ఆగ్నస్, పాఠశాల స్టాఫ్, సెక్రటరీలు ప్రసాదరావు, రాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

**వరంగల్ వాయిస్, వడ్డేపల్లి :** కాజీపేట పట్టణం, వడ్డేపల్లి చెరువు కట్ట, ట్యాంక్ బండ్ సమీపంలోని శ్రీ వల్లి దేవా సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ వ్యవస్థాపకుడు బోళ్ల వాణి కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్, వ్యాకరణ కృష్ణమూర్తి బృందంచే మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దైవదర్శనాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని,





స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, కోటిలింగం, మర్యాద కృష్ణ, రాజేష్, గోవర్ధన్, సునీల్, అజయ్, ప్రవీణ్, ఆలయ సిబ్బంది పి.రవితేజ, జేకే, ఎం.రవి, జే.రాజు, బోళ్ల రమేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** క్రిస్మస్ పర్వదినానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులు, క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులతో క్రిస్మస్ పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ తో పాటు అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. పండుగల నిర్వహణలో అందరి సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. సమన్వయంతో పండుగ నిర్వహించి ప్రత్యేకంగా పేరును తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి వెయ్యి దుస్తుల పంపిణీతో పాటు, ఫీస్ట్ నిర్వహణకు రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. క్రిస్మస్ పండుగ నిర్వహణలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పండుగ నిర్వహణలో ఏ సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ భారీ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ అనిసూర్ రషీద్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ తరపున ఏర్పాట్లు చేస్తామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ రోజున చర్చిల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల తరపున గ్రామాల్లో క్రిస్మస్ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లకు, క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు, క్రైస్తవులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ ను కట్ చేయించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాసరావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్.రమేష్, శ్రీనివాస్, ఏసీపీ కిరణ్ కుమార్, పాస్టర్లు ఐజాక్, మంద కుమార్, ఇమ్మానుయేల్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా బిల్లా మహేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జిల్లాలకు సంబంధించిన దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సర్వ సభ్యుల సమావేశం ఆదివారం హనుమకొండలోని స్థానిక సుబేదారి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సంఘం అడహక్ కమిటీ కన్వీనర్ బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. అనంతరం రాష్ట్ర బాధ్యులు నున్నపు నర్సమ్మ, బోనగిరి రాములు ఆధ్వర్యంలో సంఘం పూర్తి కార్యవర్గం ఎంపిక జరిగింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల గౌరవ సలహాదారులుగా డా.లక్కిరెడ్డి సత్యం, అధ్యక్షుడిగా బిల్లా మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఏ. సోమన్న, స్వరూప, కోశాధికారాగా వి. వాసుదేవరెడ్డి, సయుక్త కార్యదర్శిగా పి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పి.రాధిక, వి.నారాయణ రెడ్డి, ఉమారాణి, బి.రణధీర్ రెడ్డి, ఎం. శివాజి, రాజమౌళి, ఏ.కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా ఎండీ.ఫసియొద్దీన్, వేణు, ప్రభాకర్, రవీందర్, కుమారస్వామి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బిల్లా మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం సభ్యుల సహకారంతో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీకి సంబంధించిన మినహాయింపు జీవో ఇవ్వడంతో పాటుగా గతంలో పీఆర్సీ కమిటీ ప్రతిపాదించినట్లుగా ఉపాధ్యాయులకు అదనంగా ఏడు క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు తిరుపతి, సుధాకర్, శ్రీదేవి, పార్వతి, శ్రీనివాస్, చేరాలు, ధనంజేయి, శేషగిరి,సులోచన, ప్రణహి, సృజన, రాజేందర్, సాయి ప్రసాద్, శకృనాయక్ తదితరులు యాభైకి పైగా సభ్యులు పాల్గొన్నారు.

# వరంగల్ తహసీల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ వాసు చంద్ర



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని వరంగల్ మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం వరంగల్ ఆర్డీఓ వాసు చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్ఐ జలపతి రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా షష్ఠి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్‌లో కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర దేవాలయంలో సోమవారం షష్ఠి సుబ్రహ్మణ్య స్వామి పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ విచ్చేసి పంచామృత అభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గుండేటి రజనీకాంత్, రాజేష్, మార్తా దీపక్, పెద్దూరు శ్రీనివాస్, ఆలయ కమిటీ మెంబర్స్ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు తోట బాలరాజ్, నీలం శ్రీనివాస్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపర్చండి

## కాంగ్రెస్ నేత బక్క జడ్సన్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసేందుకు నల్గొండ నుంచి గ్రాడ్యుయేట్ ఓటర్లను, విద్యార్థులను, ప్రొఫెసర్లను కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ కలుస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఉద్యమాల పేరుతో మోసం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలకు రెచ్చగొట్టే విధానంతో కారకులు అయ్యారని తెలియజేశారు. రానున్న గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో తాను పోటీ చేస్తున్నానని తెలియపరుస్తూ అందరినీ కలుస్తున్నానని, అందులో భాగంగా సోమవారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను, గ్రాడ్యుయేట్స్ ఓటర్లను, ప్రొఫెసర్లను, యువకులను కలిశానని బక్క జడ్సన్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలపై 200కు పైగా కేసులు వేశానని, ఎప్పటికప్పుడు పోరాడుతూ ఉన్నానని, రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పట్ల పట్టించుకోలేదని, ఏ ఆకాంక్ష కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదో, ఆ కలను నెరవేర్చకుండా కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో బాగుపడ్డదన్నారు. ఈ రాష్ట్రంలో పోరాడే నాయకత్వం ఉండాలని, రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రశ్నించే గొంతు నొక్కిందని బక్క జడ్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో బక్క జడ్సన్ అనే నన్ను బలపరచండని వరంగల్, హనుమకొండ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను, యువకులను, ప్రొఫెసర్లను, స్థానిక ప్రజలను కలిసి కోరారు.



## హోంబలే నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్

'కేజీఎఫ్', కాంతారా చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ప్రస్తుతం సలార్ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. కన్నడ స్టార్ హీరో శ్రీమురళి హీరోగా హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'బఘీరా'. ఈ సినిమాకు 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కథ అందిస్తుండగా.. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఇక ఈ సినిమా శ్రీమురళికి గొప్ప పేరు తెచ్చిపెడుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది.



## 19న హనుమాన్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమాను రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. యూనివర్సల్ ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే హై టెక్నికల్ వాల్యూస్‌తో కట్ చేసిన విజువల్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు తెగ వెయిటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమా ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. హనుమాన్ ట్రైలర్ ను డిసెంబర్ 19న లాంఛ్ చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే ఈ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఏషియన్ మహేష్ బాబు మాల్‌లో(ఏఏఏ) నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ తాజాగా ప్రకటించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## నా సామిరంగాలో అల్లరి నరేశ్

చాలా రోజుల తర్వాత టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ చిత్రం 'నా సామిరంగ'. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా.. విజయ్ బన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్‌ను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మరో స్టార్ కాస్ట్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అల్లరి నరేష్ అంజి అనే ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ.. మా అంజి గాడ్ని పరిచయం చేస్తున్నాం లేదంటే మాటొచ్చేత్తది అంటూ రాసుకొచ్చింది. మరోవైపు ఈ సినిమా నుంచి ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ పాట చూస్తే.. హీరో హీరోయిన్ల మధ్య సాగే కలర్ ఫుల్ ట్రాక్ సినిమాకు హైలెట్ కానుందని విజువల్స్ చెబుతున్నాయి.



## అవన్నీ ఉత్త పుకార్లే..

పూజా హెగ్డేను చంపేస్తామంటూ వచ్చిన ఫోన్ కాల్ నిజం కాదని ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది. తాజాగా పూజాకు బెదిరింపు కాల్స్ వచ్చాయంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది. దీనికి కారణం దుబాయ్‌లోని ఓ కార్యక్రమానికి వెళ్లారని.. అక్కడ గొడవ జరగడంతో కొందరు వ్యక్తులు ఆమెను చంపేస్తామంటూ బెదిరించారని బాలీవుడ్ మీడియాలో ఓ వార్త వచ్చింది. దీంతో ఆమె ఫ్యాన్స్ కంగారుపడి సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. తాజాగా దీనిపై పూజా టీమ్ క్లారిటీ ఇచ్చింది. అలాంటిదేమీ లేదని స్పష్టం చేసింది. 'అసలు నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి తప్పుడు వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. ఇందులో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి అవాస్తవాలను నమ్మకండి' అని ఓ ప్రకటనలో పూజా హెగ్డే పీఆర్ టీమ్ తెలిపింది. దాంతో ఆమె. దీంతో పూజా అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పూజాహెగ్డే తాజాగా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాలో కనిపించారు. త్రివిక్రమ్-మహేశ్‌ల కాంబోలో వస్తోన్న 'గుంటూరు కారం'లో మొదట ఆమెనే హీరోయినగా ఎంపిక చేశారు. పలు కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం షాహిద్ కపూర్ హీరోగా మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్న ఓ బాలీవుడ్ చిత్రంలో పూజా నటిస్తున్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని**

**వేలాదిగా తరలి వచ్చిన భక్తులు**



**వరంగల్ వాయిస్, కల్చరల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత ఐదు రోజులుగా ఎంతో నిష్ఠగా నిర్వహిస్తున్న శ్రీ సుబ్రహ్మణ్య యాగం సోమవారం శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవంతో సుసంపన్నమైంది. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన నాయిని రాజేందర్ రెడ్డికి పూర్ణకుంభంతో ఆలయ ఈఓ శేషభారతి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 4 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నిత్యాహ్నికం ప్రారంభమై అభిషేకం, ఆవరణార్చనలతో, ప్రాతఃకాల పూజ ఏడు గంటల వరకు సాగింది. అనంతరం కల్పోక్త ప్రకారం శ్రీ సుబ్రహ్మణ్య యాగం, మధ్యాహ్నం 12గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. వెంటనే కళ్యాణోత్సవం ప్రారంభమైంది. కళ్యాణోత్సవం అనంతరం ఎమ్మెల్యేకు వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించగా ప్రధానార్చకులు భద్రకాళి శేష స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ వ్యాపారవేత్త ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి, శిల్పశాస్త్ర ఉన్నత ప్రమాణాలతో కుంభకోణం ప్రముఖ శిల్పి రాము స్థపతి ద్వారా రూ.2 లక్షలు వెచ్చించి 2.5 అడుగుల ఎత్తుతో భద్రకాళీ భద్రేశ్వర పంచలోహాలతో అత్యంత సుందరంగా తయారు చేయించిన మూర్తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు. తదుపరి అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులతో కలిసి నాయిని రాజేందర్ రెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

**గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన ఆర్‌టీఐఎఫ్ కమిటీ మెంబర్ రాజు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట మండల పరిధిలోని శాయంపేట శివారు సర్వే నెంబర్ 494లోని 22 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు అన్యాక్రాంతం చేశారని తెలంగాణ ఆర్ టీఐ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ మెంబర్ సంగాల రాజు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవన్స్ లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమికి అక్రమ మార్గంలో పాసు బుక్కులు సృష్టించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల రెవెన్యూ సిబ్బంది సహకారంతో ప్రభుత్వ హద్దులను తొలగించి చుట్టూ ప్రహారీ నిర్మించారన్నారు. ఇట్టి భూమి వస్కుల కొమురయ్య కు లావుని పట్టా ద్వారా వచ్చిందన్నారు. ఈ భూమికి సంబంధించి జిల్లా కోర్టు హనుమకొండలో బేరిశెట్టి కవిత, వస్కుల కొమురయ్య వారసులకు కేసు నడుస్తుండగా ఇట్టి భూమిని ఒక సొసైటీ వారు ఆక్రమించుకున్నారని విమర్శించారు. ఈ భూమి అన్యాక్రాంతానికి సహకరించిన రెవెన్యూ సిబ్బందిపైన శాఖాపరమైన చర్యలు తీసుకొని ఇట్టి భూమికి హద్దులను నిర్ణయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

# రేపటి నుంచి జూడాల సమ్మె

**మూడు నెలలుగా స్టైఫండ్ నిలిపివేతపై సీరియస్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు సమ్మెకు పిలుపునిచ్చారు. గత మూడు నెలలుగా స్టైఫండ్ ఇవ్వకపోవడంతో ఈ నెల 19 మంగళవారం నుంచి విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వైద్య, విద్య డైరెక్టర్ కు నోటీసులిచ్చారు. హౌస్ సర్జన్లు, జూనియర్ వైద్యులు, ఎస్ఆర్‌లు ఇలా దాదాపు 10 వేల మంది వైద్య విద్యార్థులు ఈ సమ్మెలో పాల్గొననున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇంటర్న్ షిప్ చేస్తున్న హౌస్ సర్జన్లు సుమారు 2,500 మంది, పీజీ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు (జూనియర్ డాక్టర్లు) సుమారు నాలుగు వేల మంది, సీనియర్ రెసిడెంట్లు మరో రెండు వేల మంది, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు 1,500 మంది వరకూ ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. కాగా, హౌస్ సర్జన్లకు నెలకు రూ.26 వేలు, పీజీ స్పెషాలిటీ వారికి తొలి ఏడాది రూ.58 వేలు, రెండో ఏడాది రూ.61 వేలు, మూడో ఏడాది రూ.65 వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు రూ.92 వేల నుంచి రూ.లక్ష వరకూ ప్రభుత్వం స్టైఫండ్ రూపంలో చెల్లిస్తోంది. అయితే, గత మూడు నెలలుగా స్టైఫండ్ బకాయిలు చెల్లించలేదని, దీని వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జూనియర్ వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు జూడాల సంఘం డీఎంఈ రమేశ్ రెడ్డి ప్రకటించారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే పీజీ వైద్య విద్యార్థులకిచ్చే స్టైఫండ్ తక్కువగా ఉందని, అదికూడా మూడు, నాలుగు నెలలకోసారి విడుదల చేస్తే అప్పుల భారాన్ని మోయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పీజీ చేస్తున్న వారిలో అత్యధికులకు వివాహాలయ్యాయని, ఇళ్లు, వాహన రుణ వాయిదాలు కట్టలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం నెలనెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జూడాల అధ్యక్షుడు కౌశిక్ కుమార్ కోరారు. కాగా, జూడాల సమ్మె నేపథ్యంలో వైద్య సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గాంధీ ఆస్పత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. అయితే, ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ లోనూ జూనియర్ వైద్యులపై జరిగిన దాడికి నిరసనగా జూడాలు ఆందోళన చేపట్టారు. విధులు బహిష్కరించి, దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ యాజమాన్యం దాడికి పాల్పడిన ప్రొఫెసర్ ను టర్మినేట్ చేయగా, పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం కమిటీతో చర్చలు సఫలం కాగా ఈ నెల 16న జూడాలు సమ్మె విరమించారు.

# ప్రజా వినతులకు పరిష్కారం చూపండి

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రీవేన్స్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో విభాగాల వారిగా ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ పై సమీక్షించి సమర్ధవంతంగా పరిష్కరించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఇంజనీరింగ్ విభాగంలో 19, హెల్త్- సానిటేషన్ విభాంగలో ఐదు, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) విభాంగలో ఎనిమిది, టౌన్ ప్లానింగ్ విభాంగలో 33 మొత్తం 65 దరఖాస్తులు వచ్చినట్లు బల్దియా అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రీవేన్స్ దరఖాస్తుల పరిష్కరంపై ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. ఈ నెల మూడో శనివారం లోగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం చూపాలన్నారు. వింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పరిష్కారించాలని, ఆ తర్వాత పెండింగ్ నుంచి తొలగించాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రి హైదరాబాద్ లో సమీక్షా సమావేశం నిర్వహించనున్న దృష్ట్యా బల్దియాకు సంబందించిన అన్ని విభాగాలకు చెందిన సమగ్ర సమాచారం 2014 నుంచి ఇప్పటి వరకు చేపట్టిన, చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి,పెండింగ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పన్నుల వసూళ్లు పెంచడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తామని, వసూళ్ల తీరు మెరుగు పడాలని, నీటి సరఫరా తీరుపై ఏఈ ల వారిగా వారి పరిధిలో ఉన్న కనెక్షన్ లు, అత్యధికంగా బకాయి ఉన్న 100 మంది చెల్లింపుదారుల సమాచారంతో త్వరలో నిర్వహించే సమావేశంకు హాజరుకావాలని కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, టీపీఆర్ ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ఈ సేవ కేంద్రాలను కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్లైన్ లో సేకరిస్తున్న పన్నుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నక్కలగుట్ట కార్యాలయంలోని ఈ సేవ సెంటర్ ను, అశోక టాకీస్ ఎదురుగా గల ఈ సేవ సెంటర్ ను, అదేవిధంగా నయీామ్ నగర్ లో గల ఈ సేవ కేంద్రాలను కమిషనర్ సందర్శించి ఆయా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ఆస్తి పన్ను, నీటి, చెత్తపన్ను, ట్రేడ్ లైసెన్స్ సేకరణను పరిశీలించారు.

# జాతరకు సహకరించండి

**మంత్రి సురేఖను కోరిన రాందేవ్**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ప్రభుత్వ మద్య విమోచన ప్రచార కమిటీ మాజీ డైరెక్టర్ దాసి రాందేవ్ కోరారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఆమె నియోజకవర్గానికి చేరుకున్నారు. దీంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాందేవ్ మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతర నిధులు అందించి అభివృద్ధి చేయాలన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి వెంటనే జాతర కమిటీతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# మెదక్ నుంచి సోనియా పోటీ

**తెలంగాణ కాంగ్రెస్ సంచలన నిర్ణయం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ నుంచి పార్లమెంటుకు పోటీ చేయించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మెదక్ ఎంపీ బరిలో సోనియా గాంధీని నిలిపేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. అయితే బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ మెదక్ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆయనపై సోనియా పోటీకి దిగితే పార్టీకి మంచి మైలేజీ వస్తుందని భావిస్తున్నారు. గతంలో మెదక్ నియోజకవర్గానకి ఇందిరా గాంధీ ప్రాతినిథ్యం వహించారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలంటే సోనియా గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలని పట్టుపడుతున్నారు. ఆమె పోటీకి నిలిస్తేనే ఎక్కువ సీట్లు రాబట్టే అవకాశం ఉంటుందంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com